మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 268
పేజీలు : 3

సోమవారం -26 ఏప్రిల్, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం

• నియమిస్తూ నోటిఫికేషన్ జారీ

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్ బ్యూరో:**

అజారుద్దీన్, కోదండరాంలను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం నియామకమయ్యారు. గత కొన్నాళ్లుగా పెండింగ్?లో ఉన్న మంత్రి అజారుద్దీన్?, కోదండరాంల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు ఇటీవల లైన్? క్లియర్ అయింది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్?పై గవర్నర్? సంతకం చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్? కోటాలో ఎమ్మెల్సీలపై నేడు గెజిట్? నోటిఫికేషన్? వెలువడింది. ఇప్పటికి మూడు సంవత్సరాలుగా గవర్నర్? కోటా ఎమ్మెల్సీలపై వివాదం కొనసాగుతోంది. అయితే ఈ నెల 30లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్? మంత్రి పదవి కోల్పోయేవారు.



# దిగ్బంధనాలు, బెదిరింపుల నీడలో

# చర్చలు అసాధ్యం




## అమెరికా చర్చలపై ఇరాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు

• ఆ దేశంతో చర్చలు అసాధ్యమని వెల్లడి


**టీ మీడియా, ఏప్రిల్ 26, ఢిల్లీ బ్యూరో :**

అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. శనివారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్?లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు.

.ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు 'ప్రెస్ టీవీ' నివేదించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**ఇరాన్- అమెరికా చర్చలపై హైడ్రామా**

ఇదిలా ఉండగా, శనివారం అమెరికా-ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో చర్చలు జరుగుతాయని అందరూ భావించారు. అయితే శనివారం రాత్రి కాసేపు హై డ్రామా నడిచింది. చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ అమెరికా ప్రతినిధులు రాకముందే ఒమన్ బయల్దేరి వెళ్లిపోయారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఫ్లోరిడాలోని పామ్ బీచ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. పాకిస్థాన్‌లో జరగాల్సిన ఉన్నత స్థాయి శాంతి చర్చలకు తన ప్రతినిధులు



జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్కాఫ్‌లను పంపడం లేదని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలక కామెంట్స్ చేశారు. తమ ప్రతినిధుల పాకిస్థాన్ పర్యటన వల్ల సమయం, ఖర్చు వృథా అవుతాయని ఆయన వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ తెలియని వ్యక్తులతో సమావేశమవ్వడానికి 15-16 గంటల పాటు ప్రయాణం చేయడం వృథా అంటూ పేర్కొన్నారు. ఇరాన్- అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు మాత్రం ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్?ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు.

### ఒమన్ నుంచి పాకిస్థాన్‌కు ఇరాన్ విదేశాంగమంత్రి

ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్?ను పాకిస్థాన్?కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. అయితే, శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా? అన్నది అనుమానమేనని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అబ్బాస్ అరాగ్చీ ఒమన్ పర్యటనలో ఉన్నారు. అయితే, చర్చల కోసం ఆయన తిరిగి పాకిస్థాన్‌కు వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అరాగ్చీ తిరిగి పాకిస్థాన్?కు వస్తే, ట్రంప్ తన బృందాన్ని పంపిస్తారా? లేదా? ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, అమెరికాతో చర్చల అంశంపై ఇరాన్?లో సైన్యం, రాజకీయ నాయకత్వం రెండుగా చీలిపోయినట్లు తెలుస్తోంది. రాజకీయ నాయకత్వం, ఐఆర్?జీసీ మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. ఐఆర్?జీసీ తీరును వ్యతిరేకిస్తూ సీనియర్ రాజకీయ నాయకులంతా ఇరాన్ సుప్రీంలీడర్ మట్నజ్తబా ఖమేనీకి లేఖ రాసినట్లు తెలుస్తోంది.

## ప్రజావాణి వ్యవస్థను రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరించాలి

### అమలు చేయాలని ఆదేశించిన సీఎం

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మహాత్మా జ్యోతిభా ఫూలే ప్రజా భవన్?లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. ఇవాళ ఉదయం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజావాణిపై మాట్లాడారు.



**ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి సేవలు**

దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్?కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు. వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని స్పష్టం చేశారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు**

ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.

**ఆలస్యం జరిగితే అధికారులదే బాధ్యత**

ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలన్నారు. ప్రజా వాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.

**ప్రజావాణికి విశేష స్పందన**

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, సత్వర పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అనతి కాలంలోనే దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. తమ సమస్యలను పరిష్కరించాలని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చి, అధికారులకు తమ సమస్యలను విన్నవించుకుంటుంటారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందనే విషయాన్ని తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉన్నదనే అంశంపై ఆయన ఆరా తీశారు. ప్రజావాణి సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం శుభపరిణామం.

## ట్రంప్ లక్ష్యంగా దుండగుడి కాల్పులు

• ఇంతకీ నిందితుడు ఎవరు ఘటన ఎలా జరిగింది?

**టీ మీడియా, ఏప్రిల్ 26, ఢిల్లీ బ్యూరో :**

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో జరిగిన ప్రతిష్ఠాత్మక వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ కార్యక్రమం కాల్పుల ఘటనతో ఒక్కసారిగా అగ్రరాజ్యమంతా ఉలిక్కిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న ఆ కార్యక్రమంలో ఓ దుండగుడు బహుళ ఆయుధాలతో భద్రతా చెక్‌పాయింట్‌పైకి దూసుకొచ్చి కాల్పులకు యత్నించడం తీవ్ర కలకలం రేపింది. భద్రతా సిబ్బంది సమయోచితంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పినా, ఘటన తర్వాత ట్రంప్ కూడా తనే లక్ష్యంగా కాల్పులు జరిపినట్లు చేసిన వ్యాఖ్యలు చేయడం మరింత సంచలనంగా మారింది. ఇదేం మొదటిసారి కాదని కూడా అనడంతో గత ఘటనలు కూడా చర్చనీయాంశమయ్యాయి. అసలు ఏం జరిగింది? ఎలా జరిగింది? నిందితుడు ఎవరు? ట్రంప్ ఏమన్నారో తెలుసుకుందాం.

**ఘటన ఎలా జరిగింది?**

వాషింగ్టన్‌లోని ప్రముఖ హిల్టన్ హోటల్‌లో డిన్నర్ నిర్వహించారు. రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరైన ఆ కార్యక్రమానికి అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే కార్యక్రమం జరుగుతున్న సమయంలో అనూహ్యంగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ చెక్‌పాయింట్ వైపు దూసుకొచ్చాడు. అతడి వద్ద షాట్‌గన్, హ్యాండ్‌గన్‌తో పాటు పలు కత్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అతడిని ఆపేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌కు గాయమైంది. అయితే అతడు ధరించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ కారణంగా ప్రాణాపాయం తప్పిందని అధికారులు తెలిపారు. గాయపడిన అధికారి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నాడు.

**నిందితుడు ఎవరు?**

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 31 ఏళ్ల కోల్ టామస్ అలెన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. ఇంజినీరింగ్‌లో చదివిన అలెన్, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసినట్టు సమాచారం. ప్రస్తుతం అతడిని



ఆసుపత్రిలో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించకపోయినా, అతడి నేపథ్యం, ఉద్దేశ్యం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. అతడు హోటల్‌లో గెస్ట్‌గా ఉన్నాడా? లేదా బయటనుంచి వచ్చాడా? అన్న అంశాలపై కూడా విచారణ జరుగుతోంది.

**ట్రంప్ స్పందన**

ఈ ఘటనపై స్పందించిన అధ్యక్షుడు ట్రంప్ దుండగుడిని లోన్ వుల్ఫ్?గా అభివర్ణించారు. "నా అభిప్రాయం ప్రకారం ఇది ఒంటరి వ్యక్తి చర్య. పెద్ద కుట్రకు సంబంధించిన ఆధారాలు లేవు" అని ఆయన తెలిపారు. ఈ దాడికి అంతర్జాతీయ పరిణామాలతో సంబంధం లేదని కూడా స్పష్టం చేశారు. ఘటన అనంతరం మీడియాతో మాట్లాడిన ట్రంప్, భద్రతా లోపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమం జరిగిన హోటల్‌ను అంతగా సురక్షితమైన ప్రదేశం కాదంటూ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి కీలక కార్యక్రమాలను మరింత భద్రత కలిగిన ప్రదేశాల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**శక్తిమంతమైన వ్యక్తులపై దాడులు జరుగుతూనే ఉంటాయ్!**

కాల్పుల ఘటనలో తానే లక్ష్యంగా ఉండవచ్చని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఒక మీడియా ప్రతినిధి దాని గురించి అడిగినప్పుడు, ఆయన "అనుకుంటాను" అని అన్నారు. తాజాగా జరిగిన ఘటన మాత్రం అనూహ్యమైనదంటూ అభివర్ణించారు. ఇదేం మొదటి దాడి కాదని తెలిపారు. తనపై దాడికి యత్నించడం ఇదే తొలిసారి కాదని, గతంలో పెన్సిల్వేనియాలోనూ దాడికి యత్నించారని చెప్పారు. శక్తిమంతమైన వ్యక్తులపై దాడులు జరుగుతూనే ఉంటాయని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని అభిప్రాయపడ్డారు.

**భద్రతపై చర్చ**

ఈ ఘటనతో అమెరికాలో హైప్రొఫైల్ ఈవెంట్ల భద్రతపై మళ్లీ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక వ్యక్తి బహుళ ఆయుధాలతో చెక్‌పాయింట్ వరకు చేరుకోవడం ఎలా సాధ్యమైందన్న దానిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే భద్రతా వ్యవస్థ వేగంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు చెబుతున్నారు. వాషింగ్టన్ డీసీ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ముందస్తు భద్రతా ప్రణాళిక సక్రమంగా అమలయ్యిందని, వెంటనే చర్యలు తీసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చిందని తెలిపారు.

**కేసులు నమోదు**

నిందితుడిపై ఫెడరల్ అధికారులు తీవ్ర అభియోగాలు నమోదు చేశారు. ప్రమాదకర ఆయుధంతో ఫెడరల్ అధికారిపై దాడి, హింసాత్మక నేరంలో తుపాకీ వినియోగం వంటి కేసులు మోపారు. త్వరలో కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. అవసరమైతే మరిన్ని కేసులు కూడా చేర్చే అవకాశముందని పేర్కొన్నారు.

**అతిథుల్లో భయాందోళన**

కాల్పుల శబ్దం వినిపించగానే డిన్నర్ హాల్‌లో కలకలం రేగింది. మొదట ప్లేట్లు పడిన శబ్దమని భావించిన అతిథులు, వెంటనే పరిస్థితి తీవ్రతను గ్రహించారు. సిబ్బంది, అతిథులు భయంతో కవర్లు తీసుకున్నారు. అనంతరం భద్రతా సిబ్బంది అందరినీ సురక్షిత ప్రదేశాలకు తరలించారు. అధ్యక్షుడు ట్రంప్, ఫస్ట్ లేడీ, ఇతర ప్రముఖులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాతే కార్యక్రమం కొనసాగింపుపై నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనతో గతంలో ట్రంప్‌పై జరిగిన దాడి ప్రయత్నాలు మళ్లీ చర్చకు వచ్చాయి. 2024లో పెన్సిల్వేనియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి.

**మోదీ స్పందన**

ఈ ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, "వాషింగ్టన్ డీసీలోని ఒక హోటల్‌లో ఇటీవల జరిగిన భద్రతా ఘటన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ క్షేమంగా, ఎటువంటి హాని లేకుండా ఉన్నారని తెలిసి ఊరట చెందాను. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదు. దానిని నిస్సందేహంగా ఖండించాలి" అని తెలిపారు. మొత్తంగా, ఈ ఘటన అమెరికాలో భద్రతా వ్యవస్థపై మరోసారి దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేసింది. నిందితుడి ఉద్దేశ్యం, అతడి వెనుక ఉన్న నేపథ్యం వంటి అంశాలు దర్యాప్తు పూర్తయ్యాకే స్పష్టమవుతాయి.

## వివరాలు చెబితే పథకాలు రావనే అపోహ వద్దు

• గవర్నర్, సీఎం సహా ప్రముఖుల సెల్ఫ్ ఎన్యుమరేషన్

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్ బ్యూరో :**

జనగణనలో భాగంగా రాష్ట్రంలో స్వీయ ధ్రువీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు శ్రీకారం చుట్టారు. మే 10 వరకు రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగనుంది. తొలిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కలు సేకరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సహా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ప్రారంభించిన గవర్నర్? : రాష్ట్రంలో జనగణన సందడి ప్రారంభమైంది. జనగణన--



2027 స్వీయ నమోదు కార్యక్రమాన్ని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో తన వివరాలు నమోదు చేసి, అధికారికంగా మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి జనగణన కావడం వల్ల ప్రాముఖ్యతను సంతరించుకుందని గవర్నర్ అన్నారు. రాష్ట్ర పురోగతికి కచ్చితమైన సమాచార సేకరణ చాలా కీలకమన్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తి డిజిటల్ జనాభా గణన అవుతుందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు.


**దేశ ప్రణాళికలకు దోహదం**

స్వీయ ధ్రువీకరణలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలను అధికారులు సీఎంకు వివరించగా, ఆన్?లైన్ పోర్టల్ ద్వారా కుటుంబ వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్,

మిగతా 3లో..

# ధనవంతులే లక్ష్యంగా మోసాలు

- అనంతపురం హనీట్రాప్ కేసులో
- వెలుగులోకి కొత్త విషయాలు



**టీ మీడియా, ఏప్రిల్ 26, అమరావతి :**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అనంతపురం హనీ ట్రాప్ గ్యాంగ్ కేసులో తవ్వేకొద్దీ కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ధనికులు, ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని నిందితులు ముగ్గులోకి దింపినట్లు తెలుస్తోంది. ఈ గ్యాంగ్‌కు కొందరు పోలీసు అధికారులు కూడా అండగా ఉన్నట్లు సమాచారం. అనంతపురంలోని ఓ పశు వైద్యుడికి ఫోన్ వచ్చింది! ఆవులకు ఆరోగ్యం బాగోలేదని మహిళ చెప్పింది! దీంతో పశు వైద్యుడు మహిళ ఇంటికి వెళ్లారు. పశువులు మేతకు వెళ్లాయని చెప్పిన మహిళ ఎండ ఎక్కువగా ఉంది ఇంట్లో కూర్చోవాలని పిలిచి వలపు వల విసిరినట్లు సమాచారం. ఆ వైద్యుడి దుస్తులు విప్పించి ఫోటోలు, వీడియోలు తీసినట్లు తెలుస్తోంది. వీడియోలు బయటపెడతామని బెదిరించి వైద్యుడి నుంచి 4 లక్షలు లాక్కున్నట్లు సమాచారం. ఇదీ అనంతపురంలో వెలుగుచూసిన హనీ ట్రాప్ కేసులోని ఓ కేసు. నిందితులు ధనికులైనవారిని ఇట్టే పట్టేసి బ్లాక్ మెయిల్ చేసి లక్షల రూపాయలు దోచుకున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీపీ నాయకుడు నరేంద్రరెడ్డి ధనికులు, ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారల జాబితా సిద్ధం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ జాబితా ప్రకారం నిందితురాలు రంగమ్మ పథకం వేసి హనీ ట్రాప్‌లో పడేసినట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది.

**పోలీసులతో పరిచయాలు పెంచుకుని ముఠాను ఏర్పాటు**

ఇప్పటివరకు 20 మందికి పైగా ఈ హనీట్రాప్ గ్యాంగ్ చేతిలో మోసపోయినట్లు సమాచారం. ఈ నెల 19న ఉదయభాస్కర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి రంగమ్మను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. కేసు మూలాలు చాలా దూరం ఉన్నాయని భావించిన ప్రభుత్వం విచారణ బాధ్యతను శిక్షణ ఐపీఎస్ అధికారి అశ్విన్ కుమార్‌కు అప్పగించింది. రంగమ్మ ఇచ్చిన సమాచారంతో ఇప్పటికే రాజేష్ నాయుడు, చంద్రకళ, జయమ్మ, అనంతకుమారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. మరోవైపు ఈ గ్యాంగ్‌తో సంబంధమున్న వైఎస్సార్సీపీ నాయకుడు నరేంద్రరెడ్డిని పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ గ్యాంగ్‌కు సహకరించిన రాప్తాడు సీఐ శ్రీహర్ష, అనంతపురం మూడో పట్టణ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్‌పై అధికారులు వేటు వేశారు. అనంతపురం రూరల్, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లకు చెందిన ఆరుగురు పోలీసులను విచారించిన అశ్విన్ కుమార్ ముఠాతో సంబంధాలున్నట్లు నిర్ధరణ కావడంతో వారిపై వేటు వేసి వీఆర్‌కు పంపారు. రంగమ్మ తనకు ఉన్న పరిచయాలతో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దిశ పోలీస్ స్టేషన్‌లో ఫ్యామిలీ కౌన్సిల్ మెంబర్‌గా పదవి దక్కించుకుంది. పదవిని అడ్డం పెట్టుకుని పోలీసులతో పరిచయాలు పెంచుకుని ముఠాను ఏర్పాటు చేసుకుని హనీ ట్రాప్‌కు పాల్పడింది. మరోవైపు పోలీసులు రిమాండ్‌కు పంపిన అనంతకుమారి అనంతపురం మొదటి రోడ్డులోని కాశీ విశ్వేశ్వర ఆలయ పాలక వర్గ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. అనంతకుమారి హనీట్రాప్ కేసులో ఉన్నట్లు నిర్ధరణ కావడంతో ఆమెను తొలగిస్తున్నట్లు పాలకమండలి తెలిపింది.

# డీజిల్, పెట్రోల్ కొరత లేదు

- మంత్రి నాదెండ్ల

**టీ మీడియా, ఏప్రిల్ 26, అమరావతి :**
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏమాత్రం లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని ఇంధన నిల్వలు, సరఫరా తీరుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. సరఫరా గొలుసులో చోటుచేసుకున్న చిన్నపాటి సాంకేతిక లోపాల వల్ల కొన్ని బంకులు మూతపడటాన్ని సోషల్ మీడియాలో భూతద్దంలో చూపిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, జేసీలు నిరంతరం మీడియా ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. అనవసర భయాందోళనల వల్ల వినియోగదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల సరఫరా వ్యవస్థపై అదనపు భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. కొన్నిచోట్ల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, లీటరుకు ఐదు రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారులకు దిశానిర్దేశం**



అంతేకాకుండా చట్ట విరుద్ధంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పోలీసు, రెవెన్యూ, తూనికల కొలతల శాఖలు సమన్వయంతో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి మొబైల్ స్క్వాడ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ వినియోగదారులకు డబ్బాలు, డ్రమ్ముల్లో పెట్రోల్ పోయవద్దని నిబంధన ఉన్నప్పటికీ, రబీ కోతలు, ఆక్వా సాగు దృష్ట్యా రైతులు ఇబ్బంది పడకూడదని మంత్రి సూచించారు. రైతులకు బల్క్?గా ఇంధనం ఇచ్చేందుకు అధికారుల సంతకంతో కూడిన ప్రత్యేక ఓచర్లను జారీ చేస్తామని వెల్లడించారు. నిన్నటి కంటే ఇవాళ పరిస్థితి మెరుగుపడిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో 411 బంకులు ( హెచ్.పి.సి -169, ×ఉజా-155, బి పి సి ఎల్ -87) మాత్రమే తాత్కాలికంగా మూతపడ్డాయని వివరించారు. వీటిని తక్షణమే పునరుద్ధరించేలా ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకోవాలి అని మంత్రి మనోహర్ తెలిపారు.

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

అదే విధంగా ఆయిల్ డిపోల నుంచి అవుట్‌లెట్స్‌కు నిరంతరం సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంత్రి నాదెండ్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రైవేటు ఆయిల్ కంపెనీల డిపోలను కూడా తనిఖీ చేయాలని, డీలర్ అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తే క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాహనదారులు సంయమనం పాటించాలని, ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. మార్కాపురం జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత వేధిస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. పెట్రోల్, డీజిల్ ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ కొనసాగుతోంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాల్లో దాదాపుగా బంకులు మూతపడ్డాయి. మార్కాపురంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులో ఉదయం నుంచి ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి. ఇంధన కొరత, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.

# ఉప ముఖ్యమంత్రి, ఆర్టీసీ జేఏసీల మధ్య చర్చల సారాంశము

- జిల్లా జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్

**టీ మీడియా, ఏప్రిల్ 26, ఖమ్మం :**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఆర్టీసీ జేఏసీల మధ్య జరిగినటువంటి ఆర్టిసి కార్మికుల యొక్క డిమాండ్స్ ల చర్చల సారాంశము... కార్మికుల కోరుకున్నటువంటి తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో వీలైనం చేయుటకు అంగీకరించినారు.. మంత్రులు , ఉన్నతిఅధికారులు ,కార్మికుల గుర్తింపు పొందిన యూనియన్ల ప్రతినిధులయొక్క ఆధ్వర్యంలో సబ్ కమిటీ వేసి వీలిన ప్రక్రియను కొనసాగించడం జరుగుతుంది.. గత ప్రభుత్వం యూనియన్లపై నిషేధం విధించడం జరిగినది మరల యూనియన్లకు ఆర్టీసీలో అనుమతి ఇవ్వడం జరిగినది త్వరలో ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వ పెద్దలతో అంగీకారం జరిగింది.. అలాగే 2021 పి ఆర్ సి నీ 11 శాతం ఇచ్చుటకు అంగీకారం జరిగినది.. ఇది యొక్క ఐదు సంవత్సరాల యొక్క పిఆర్సి ఏరియాస్ ను




కార్మికుడు రిటైర్డ్ అవుతున్న సందర్భంలో వారి కి చెల్లించడం జరుగుతుంది.. బెడ్ విన్నెర్స్ స్కీం క్రింద తీసుకున్నటువంటి ఉద్యోగుల పిల్లలను తాత్కాలిక పద్ధతిని కాకుండా వారు ఏ రోజైతే జాయిన్ అవుతున్నారో ఆ రోజు నుంచి రెగ్యులర్ ప్రతిపాదికన తీసుకోవడం జరుగుతుంది... అలాగే గ్రేటర్ హైదరాబాద్ నందు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్న తరుణంలో కార్మికులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నటువంటి సందర్భంలో వారిని ఇతర రీజియన్లకు బదిలీ చేసే అంశమును నిలుపుదల చేసి వారు ఏ డిపోలో పనిచేస్తున్నారో వారు అక్కడే ఉండేటట్టుగా అంగీకారం కుదిరింది.. అలాగే కార్మికుల యొక్క స్థితిగతులపై ఆర్టీసీ ఉన్నత అధికారుల ద్వారా పరిష్కరించుటకు అంగీకరించారు.. అలాగే జేఏసీ తలపెట్టినటువంటి 32 డిమాండ్స్ ని కూడా విడతలవారీగా నెరవేర్చుటకు గౌరవ ఆర్టీసీ ఎండీ తో చర్చించి పరిష్కారం చూపుటకు అంగీకరించినారు. ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ తెలిపారు.

# సిఐటియులో చేరిన ఆశా వర్కర్స్

- సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి
- సిహెచ్. చంద్రశేఖర్





**టీ మీడియా, ఏప్రిల్ 26, కోడూరు:**
తిరుపతి జిల్లా, ఓబులవారిపల్లి మండలంలో పనిచేస్తున్న ఆశ వర్కర్స్, సిఐటియు అనుబంధ సంఘం ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ లో చేరినట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్. చంద్రశేఖర్ ప్రకటించారు. ఆదివారం కోడూరు ఎన్జీవో, హోమ్ లో, సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సిఐటియు, జిల్లా నాయకురాలు, ఎస్ శ్రీలక్ష్మి, హాజరైన ఆశా కార్యకర్తలకు , సిఐటియు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి, కార్మికుల హక్కుల కోసం, ఐక్యంగా పోరాడాలని, పిలుపునిచ్చారు. కనీస వేతనాలు లేకుండా, రాష్ట్ర ప్రభుత్వం,వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు, ప్రభుత్వం ఇచ్చే పదివేల లో, 4000 దాకా, తిరగడానికి ఖర్చులు అవుతున్నాయి అన్నారు.కనీస వేతనం 26,000 ఇవ్వాలని, వేతనాలు నెల నెల సక్రంగా చెల్లించాలని, టి ఏ, డి ఏ, చెల్లించాలని, సెలవులు ఇవ్వాలని, నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్స్, ఇవాళ అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, ఆశా సంఖ్యను పెంచాలని పని భారం తగ్గించాలన్నారు. దహన ఖర్చులకు, ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ పదిలక్షలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా, 8 గంటల పని హక్కును, అమరవీరుల,మేడే కార్యక్రమాన్ని పాల్గొని జయప్రదం చేయాలని, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో. సిఐటియు ఓబులవారిపల్లి మండలం కన్వీనర్, నాగిపోగు. పెంచలయ్య, కోడూరు మండల కార్యదర్శి. ఏపీఎండీసీ, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, జనరల్ సెక్రటరీ, ఎం. శ్రీనివాసులు, వివోఏ ఆనిమేటర్స్, సంఘం జిల్లా నాయకులు, నగీరీపాటి. ఆనంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, ఎస్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు. ఓబులవారిపల్లి మండలం ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు, అనుబంధ,

**నూతన కమిటీ ఎన్నిక!**

కన్వీనర్ గా, జి రాజి, కో కన్వీనర్ గా, ఎం. మేనక, కమిటీ సభ్యులుగా, నవీన, భాగ్యమ్మ, కవిత, శాంత కుమారి, రోజా, చిన్నమ్మి, శిరీష, వెంకట లక్ష్మమ్మ, బాలమ్మ, తదితరులను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## టీటీడీకి రూ.1.20 కోట్లు విరాళం



**టీ మీడియా, ఏప్రిల్ 26 , తిరుమల:**
హైదరాబాద్ కు చెందిన మాక్స్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన శ్రీ బి.వి.వి.ఎస్.ఎన్. రాజు ఆదివారం టీటీడీకి రూ.1.20 కోట్లు విరాళంగా అందించారు.ఇందులో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు రూ.44 లక్షలు, శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.76 లక్షలు విరాళం ఇచ్చారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

## హ్యాండ్‌బాల్ జట్టు అద్భుత ప్రదర్శన

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు మూడో స్థానం హనుమకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన ఎనిమిదవ తెలంగాణ హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్ జూనియర్ బాయ్స్ -- 2026 పోటీలలో వనపర్తి జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు విశేష ప్రతిభ కనబరిచి మూడవ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన జట్లతో పోటీ పడుతూ వనపర్తి క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతల జాబితాలో నిలిచారు. ఈ జట్టులో పాల్గొన్న క్రీడాకారులు యశ్వర్ధన్, హర్షవర్ధన్,సాయి చరణ్, జీవన్, గౌతమ్, రోహిత్, పృథ్వీరాజ్, లోకేష్ నాయుడు, పృథ్వీరాజ్, తరుణ్, శరత్, శివశంకర్, దీక్షిత్ జట్టుకు కోచ్‌లుగా సుధీర్, ఉమాశంకర్ వారు సేవలందించారు. వీరి మార్గదర్శకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది.

## వాసవి మాత జయంతి వేడుకలు

**టీ మీడియా,ఏప్రిల్26, పెబ్బేరు :**



పెబ్బేరు పట్టణంలోనీ ఆర్యవైశ్యుల ఇలవేల్పు ఆరాధ్య కుల దేవత అయిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు పెబ్బేరు పట్టణంలోని వాసవిమాత ఆలయంలో జరిగాయి .తెల్లవారుజామునే ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారికి పంచామృతాభిషేకాలునిర్వహించి విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు .అనంతరం ఆర్యవైశ్య మహిళలు ,పురుషులు ,పెద్దలు, యువతీ యువకులు, అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మహిళలు అమ్మవారిని విశేషంగా అలంకరించారు వాసవిమాత పారాయణం చేసి మంగళహారతి ఇచ్చారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు సాయంత్రం కనకాంబరం పూలతో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పల్లకిసేవ మంగళహారతి నీరాజనంతో వాసవి కనయక పరమేశ్వరి నామస్మరణతో మారుమ్రోగింది.



## హజ్ యాత్రికులను సన్మానించిన మాజీ మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :**
మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్ ఆధ్వర్యములో జరిగిన హజ్ యాత్రికుల అభినందన సభలో పాల్గొని హజ్ యాత్రికులను సన్మానించారు.హజ్ యాత్ర చేస్తున్న ఇంతియాజ్, గూడు.మహమూద్,అజీమ్,అబూ బకర్, అనీస్,సలీం, మతీన్,ఫరూక్,అజీజ్ ఖాన్,మాలిక్ ఖాన్, ఫైజాన్,మహమూద్,అజ్మత్ కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మశుద్ధి పవిత్ర జీవిత సంకల్పం కోసమే ముస్లిం సోదరులు హజ్ యాత్ర చేస్తారని అన్నారు.హజ్ యాత్రికులకు సన్మానం,విందు ఏర్పాటు చేసిన జోహెబ్ హుస్సేన్ ను అభినందించారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస రమేష్ గౌడ్,నందిమల్లఅశోక్, కౌన్సిలర్.శ్రీకర్గౌడ్,బండారు.కృష్ణ, సమద్,స్టార్.రహీమ్, యూసుఫ్, డ్యానియల్, హారీఫ్,ఏ.కె.పాషా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమవుతున్న పెట్రోల్, డీజిల్ కొరత

- నో స్టాక్ బోర్డులతో వెనుదిరుగుతున్న వాహనదారులు



**టీ మీడియా, ఏప్రిల్ 26, అశ్వరావుపేట:**
దమ్మపేట, మండలంలో పెట్రోలు, డీజిల్ లకు తీవ్ర కొరత ఏర్పడింది. దమ్మపేట, మందలపల్లి, గండుగులపల్లిలో హెచ్పీ, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలు బంకులు ఉన్నాయి. వీటి అన్నంటిలో నో స్టాక్ బోర్డు లు దర్శనమివ్వడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో సామాన్య వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత కొన్ని రోజులుగా సరఫరా క్రమంగా తగ్గడంతో పలు పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. బంకుల్లో స్టాక్ అయిపోవడంతో యాజమాన్యాలు నో స్టాక్ బోర్డులు పెట్టి బంకులను మూసివేస్తున్నాయి. బంకుల మూసివేతతో దమ్మపేట పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో ట్రాక్టర్లు, ఇతర యంత్రాలకు డీజిల్ దొరక్కపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట బంక్ లపై ఏపీ సరిహద్దు ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండటంతో అక్కడి వాహనదారులు తెలంగాణ సరిహద్దుల్లోని బంకులకు క్యూ కడుతున్నారు. దీనివల్ల స్థానిక బంకుల్లో ఉన్న నిల్వలు కూడా వేగంగా అడుగంటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మరియు ఆయిల్ కంపెనీలు దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం డీలర్లకు సరఫరా అందడం లేదని తెలుస్తోంది. అడ్వాన్స్ నగదు చెల్లించినా ఇండెంట్ క్యాన్సిల్ అవ్వడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని డీలర్లు పేర్కొంటున్నారు. వదంతులను నమ్మవద్దని అధికారులు కోరుతున్నప్పటికీ, బంకుల వద్ద గంటల తరబడి వేచి చూసినా ఇంధనం లభించకపోవడంతో జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. పెట్రోలు, డీజిల్ కొరత నిజంగానే ఉన్నదా, లేదా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట మండలంలో పెట్రోల్ బంక్ ల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడంతో దీనిపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెట్రోలు బంకుల్లో ప్రజావసరాలకు సరిపడా నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## సాంప్రదాయ శిల్పులకు సన్మానం

**టీ మీడియా , ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :**



ప్రపంచ శిల్ప కళా దినోత్సవాన్ని ఏప్రిల్ నాల్గవ శనివారం పురస్కరించుకొని వంశ పారంపర్యమైన శిల్పులను సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. శిల్పకళను ప్రవృత్తిగా తీసుకొని శిల,దారు, సిమెంట్ లలో దేవతా విగ్రహాలను తయారు చేస్తున్న శిల్పులు బైరోజు చంద్ర శేఖర్, డా.బైరోజు శ్యాం సుందర్ సోదరులను సాహితీ కళా వేదిక సభ్యులు ఆదివారం స్వగృహంలో సన్మానించారు.ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ లలిత కళలలో శిల్పానిది ప్రత్యేకమైన స్థానమని అరుదైన ఆ కళను బ్రతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సాంప్రదాయ శిల్పుల కుటుంబానికి చెందిన బైరోజు సోదరులు వృత్తిరీత్యా తెలుగు భాషోపాధ్యాయులు అయినప్పటికీ తమ తీరిక సమయాలలో శిల్పాలు తయారు చేస్తుంటారు.వీరు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవాలయాలకే గాక కర్నూలు, నల్గొండ, అదిలాబాద్ తదితర ప్రాంతాలకు దేవతా మూర్తులను తయారు చేయడం అభినందనీయం అన్నారు.వీరి శిల్ప కళా సేవను అభినందిస్తూ తెలుగు విశ్వవిద్యాలయం వంటి సంస్థలే గాక చిన్నజీయర్ స్వామి, విద్యా నృసింహ భారతి, సిద్ధిలింగ మహాస్వామి లాంటి ఆధ్యాత్మిక గురువులు విగ్రహ ప్రతిష్ఠా సందర్భాలలో సన్మానించింది ఆయన గుర్తు చేశారు. ఈనాటి కార్యక్రమంలో రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు యాదవ్, గోపాలపేట ఏంఇఓ ఎస్. చంద్ర శేఖర్,సామాజికవేత్త గంధం నాగరాజు,బండారు శ్రీనివాస్,బుచ్చిబాబు,శ్రీనివస్, సాయి దరహాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన వైరా ఎమ్మెల్యే

**టీ మీడియా,ఏప్రిల్26,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మోట్ల గూడెంలో జరిగిన వివాహ వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ హాజరయ్యారు.మోట్లగూడెంకు చెందిన తేజశ్రీ నాగలక్ష్మి -శ్రీనివాస్ ల వివాహ వేడుక ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా హాజరైన ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడుగు పెంటయ్య, మాలోత్ బావుసింగ్, భూక్య బాలు, ఉప సర్పంచ్ తాటి రామారావు,డిసిసి ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాథం, వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, దూడ అర్జున్, కనకం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారి భవనాశి గణేష్ మృతి

**టీ మీడియా,ఏప్రిల్26,సింగరేణి(కారేపల్లి):**



కారేపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారి భవనాశి గణేష్(గణపతి) ఆదివారం మృతి చెందారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గణేష్ ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయన పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందారు.కారేపల్లి మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు గా పనిచేసిన గణేష్ కారేపల్లి లో హోటల్, వైన్ షాపు, ఎయిర్ టెల్ డిస్ట్రిబ్యూటర్ వంటి వ్యాపారాలు నిర్వహించారు.గణేష్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.గణేష్ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరావు తలారి దేవప్రకాష్ , ముక్కా సీతారాములు,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, పుట్ట నాగేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వర్లు,వాసవి క్లబ్ నాయకులు ఎర్ర నరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, మొరిశెట్టి కిరణ్, ఓరుగంటి రంగ, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.




## సండే ఫన్ డే లో చైర్మన్

**టీ మీడియా ,ఏప్రిల్ 26 ,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణంలోనీ మున్సిపల్ ఆఫీసు ఆవరణలో సండే ఫన్ డే కార్యక్రమం రాష్ట్ర పురపాలక శాఖ సి డి ఎం ఎ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సండే ఫండే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం 6 30 గంటలకే మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో యోగా కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ యోగా శిబిరంలో చైర్మన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా నిపుణుల సమక్షంలో సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలను అభ్యసించారు ప్రతి ఆదివారం సండే ఫండేలో భాగంగా క్రీడలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మున్సిపల్ యంత్రాంగం ప్రకటించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖాజా అరిఫుద్దీన్ కౌన్సిలర్ దాసరి జములమ్మ వివిధ విభాగాల అధికారులు మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు యోగా ద్వారా రోజంతా ఉత్సాహంగా గడిపే అవకాశం లభిస్తుందని సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గృహప్రవేశాలు పాల్గొన్న చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 26 ,పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీలో పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం పలు గృహ ప్రవేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులోని వడ్ల నారాయణ చారి వడ్ల నాగమ్మ 8వ వార్డులోని శీలం బిసన్న భార్య వెంకటేశ్వరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించి వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సాగర్,మాజి సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్లు రామన్ గౌడు ,బి మోతే రాముడు, బుర్రమోని రాములు యాదవ్ ,రణధీర్ రెడ్డి ,రంగం నరసింహ ,గొల్లవెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :**





జనగణన 2027 లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న మొదటి విడత సెల్ఫ్ ఎన్యుమరేషన్(స్వీయ జనగణన) లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. తాను కూడా ఆదివారం సెల్ఫ్ ఏన్యూమరేషన్ లో పాల్గొని జనగణనలో తన వివరాలను నమోదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన వెబ్సైట్ ( ష్ట్రజూం://ంవ.ఎవఅ-ంబం.న్రశీజ.ఱఅ ) ద్వారా అందరూ సెల్ఫ్ ఏన్యూమరేషన్ లో పాల్గొని, సొంతంగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 తో మొదలై మే 10వ తేదీ వరకు కొనసాగన ఉందని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికులకు భద్రత వస్తువులు కరువు

## కార్మికుల జీవితాలతో చెలగాటం

- అనేక రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు
- ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు

**టీ మీడియా, ఏప్రిల్ 26, వనపర్తి బ్యూరో :**
పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాదకర పనులకు పురమాయిస్తున్న గుత్తేదారులు- కనీస రక్షణ ఉపకరణాలనూ అందించడం లేదు. కార్మికులకు భద్రత పరికరాలపై కనీస అవగాహన లేదు. అవగాహన కల్పించవలసిన అధికారులు అవగాహన కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల్లో చాలా మంది దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశాల్లోని దుర్భర పరిస్థితులతో కార్మికులు మొత్తం 19 రకాల వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నా వారి సంక్షేమంపై ప్రభుత్వాలు పెద్దగా దృష్టిపెట్టడం లేదని సామాజికవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. చెత్తను సేకరించడం నుంచి డ్రైనేజీల క్లీనింగ్ వరకు ప్రతిరోజూ ప్రమాదకరమైన పనులను చేస్తున్న వీరికి కనీస భద్రత కరువైంది. వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, స్థానిక బజార్ ప్రాంతంలోని డ్రైనేజీలో పేరుకుపోయిన మురికి నీరు, ఇతర చెత్త వ్యర్థాలతో ఉన్న డ్రైనేజీ



శుభ్రపరిచే పనులకు ఎలాంటి భద్రతా పరికరాలు (సేఫ్టీ గ్లౌజులు, మాస్కులు, బూట్లు, యూనిఫామ్ మొదలైనవి) అందించకుండా నేరుగా చేతులతో పనిచేయిస్తున్న సంబంధిత మున్సిపల్ అధికారులు. ఈ విధంగా కార్మికులను రక్షణ లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో పని చేయించడం, భారతదేశం లోని ప్రస్తుత కార్మిక చట్టాలు, పారిశుద్ధ్య కార్మికుల రక్షణకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాలిటీ ద్వారా మాస్కులు, గౌజులు, గమ్ భూట్లు, రేడియం జాకెట్లు, సబ్బులు, శానిటైజర్లు ఇవి కార్మికులకు అందజేయ్యాల్సి ఉండగా వీరిని పట్టించుకునే అధికారులు కరువైయ్యారు. నిత్యం దుమ్ముతో కూడుకున్న చెత్త, మురికి కాలువలు శుభ్రం చేస్తున్నా కార్మికులకు విష వాయువులు, బ్యాక్టీరియా సోకకుండా, మాస్కులు, గ్లాజులు ఉపయోగపడుతాయి.
గమ్ బూట్లు గాజుముక్కలు, ముళ్లనుంచి రక్షణఇచ్చేందుకు ఉపయోగపడుతాయి.
రేడియం జాకెట్లు తెల్లవారుజామున చీకటిలో రోడ్లపై ఊడ్చే సమయంలో వాహనదారులతో కనిపించేలా ఇవి రక్షణ నిస్తాయి.
సబ్బులు, శానిటైజర్లు పని ముగిసిన తర్వాత శుభ్రత కోసం వీటిని
ఉపయోగిస్తారు. ఈలాంటి రక్షణ కవచాలను కార్మికులకు అందించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అవి ఎక్కడా కూడ అమలు కావడం లేదు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు వేదనతో మాట్లాడుతూ తమ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని, ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా మురుగు నీటిలో దిగడం వల్ల తరచుగా చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నామని ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాం, కానీ మా ఆరోగ్యం గురించి పట్టించుకునే వారు లేరు అని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి ప్రతి పారిశుద్ధ కార్మికుడికి సేఫ్టీ కిట్ అందించాలని, అలాగే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిధుల కొరత సాకుతో కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదని ఆయా గ్రామాల పారిశుద్ధ కార్మికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఛీటింగ్ కేసులో సినీ నటి అషు రెడ్డి

- పెళ్లి పేరిట రూ.9.35 కోట్లు మోసం చేసిందని ఫిర్యాదు

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్ బ్యూరో:**



ఓ యువకుడిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు వాయిదాలు వేస్తూ రూ.9.35 కోట్లు తీసుకుందన్న ఆరోపణలపై తాజాగా సినీ నటి అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై హైదరాబాద్? సీసీఎస్?లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్? షేక్?పేట్? వాసి యెనుముల సత్యనారాయణ కుమారుడు వై.వి. ధర్మేంద్ర లండన్?లో సాఫ్ట్?వేర్? ఇంజినీర్?గా పని చేస్తున్నారు. 2018లో ఇండియాకు వచ్చిన సమయంలో అతనికి అషు రెడ్డి అలియాస్? వెంకట అశ్విని రెడ్డి కొయ్యి పరిచయమైంది.

**అవసరాల పేరిట డబ్బులు అడగటం**

ఆమె అమెరికాలో చదువు పూర్తి చేసి సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్?కు వచ్చినట్లు తెలిపింది. పరిచయమైన కొద్ది రోజుల్లోనే తనను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుందామని తన కుమారుడు ధర్మేంద్రను నమ్మించిందని.. ఆ తర్వాత ఆర్థిక అవసరాల పేరుతో డబ్బులు అడగటం ప్రారంభించిందని సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా కారు, బంగారం, ఆస్తులు కొనుగోలు చేయించుకుని అవన్నీ ఆమె పేరిటే రిజిస్ట్రేషన్? చేయించుకుందని వారు తెలిపారు. ఆ తర్వాత అషురెడ్డి కుటుంబ సభ్యులు ధర్మేంద్రను కలిసి సంబంధాన్ని ఓకే చేస్తున్నామంటూ పండితుడిని పిలిపించి హడావుడి చేశారన్నారు.

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

తరువాత అషు రెడ్డి మాత్రం ముఖం చాటేసి, పలుమార్లు అడిగినా పెళ్లికి నిరాకరించిందని, 2025 వరకు ఆమె తన కుమారుడి నుంచి రూ.9.35 కోట్ల విలువ చేసే నగదు, బంగారం సుమారు 5 కిలోలు, ఫ్లాట్?లు, వాహనాలు కొనుగోలు చేయించుకుందని, అంతేకాకుండా అదనంగా ఆమె సోదరి కూడా రూ.50 లక్షలు తీసుకుందని ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీఎస్? పోలీసులు అషురెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు ధర్మేంద్ర నుంచి అషు రెడ్డి ఏ రూపంలో డబ్బులు తీసుకుంది? బ్యాంకు లావాదేవీలు ఉన్నాయా? లేదా వస్తువుల రూపంలో తీసుకున్నారా? అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

**సోషల్ మీడియాలో స్పందించిన అషు రెడ్డి :**

తనపై వచ్చిన ఆరోపణలపై నటి అషు రెడ్డి తాజాగా స్పందించారు. తన ప్రమేయం లేకుండా తన గురించి వార్తలు రాసినా, తప్పుడు ప్రచారం చేసినా లీగల్? యాక్షన్? తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు సోషల్? మీడియాలో పోస్టులో పెట్టారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 26 ,పెబ్బేరు:**



పెబ్బేరు మండలం లోని తిప్పాయ పల్లి గ్రామంలో రమాదేవి మహేశ్వర్ రెడ్డిల కూతురు త్రయా రెడ్డి భారతకుమార్ రెడ్డిల వివాహానికి హాజరు అయిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ వి సౌజన్యదిలీప్ కుమార్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ పున్న విశ్వరూపం , మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి , కౌన్సిలర్ చిన్న ఎల్లా రెడ్డి, ఎద్దుల సాయినాథ్ రాజశేఖర్, అశోక్ రెడ్డి ,వీరస్వామి నాయుడు,ఆంజనేయులు, కర్నాకర్ కొండలయ్య, పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

- 8 ఎకరాల్లో రూ.6 లక్షల పంట నష్టం

**టీ మీడియా,ఏప్రిల్26,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం, గుంపెళ్ళగూడెం గ్రామాల సరిహద్దు లలో ఆదివారం పంట చేలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు రైతులకు సంబంధించి ఎనిమిది ఎకరాల మొక్కజొన్న పంట కాలిపోయింది. మొక్కజొన్న పంటకు నిప్పు అంటుకోవడంతో గమనించిన చుట్టుపక్కల రైతులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. రైతులు మొక్కజొన్న పంట కోసి కుప్పలుగా పెట్టారు. కొందరు రైతులు కోయడానికి సిద్ధంగా ఉండగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కుమ్మరి పాపారావు, గుగులోత్ వీరన్న, ఎన్. ఉపేందర్ లకు చెందిన 8 ఎకరాల పంట పూర్తిగా దగ్ధమైంది. దీంతో సుమారు రూ.6 లక్షల మేరకు నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## కూసుమంచిలో ఘనంగా బంగారు మైసమ్మ తల్లి పండుగ

**టీ మీడియా ఏప్రిల్ 26 కూసుమంచి**
తెలంగాణ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే గ్రామ దేవతలలో బంగారు మైసమ్మ తల్లి ఒకరు. గ్రామాలను, ప్రజలను, పశువులను కాపాడే తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తులు విశ్వసించి కొలుస్తారు .బంగారు మైసమ్మ తల్లి పండగ ఉత్సవాలను మండల కేంద్రం కూసుమంచి , నాయకన్ గూడెం గ్రామాలలోని క్రొత్త ఎస్సీ (మాదిగ ) కాలనీలో ఆదివారం ఘనంగా జరిపారు.. భక్తులు మైసమ్మ తల్లి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పూజించి, పసుపు కుంకుమ చీర సారె సమర్పించి మహిళా భక్తులు తమ మొక్కును చెల్లించారు . మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలు డీజే పాటల డ్యాన్సులు చేస్తూ కుల పెద్దనుతమ ఇంటి నుంచి ఊరేగింపుగా తోడుకొని అమ్మవారి గుడి వద్దకు తోలుకొని వచ్చారు. అనంతరం బంగారు మైసమ్మ తల్లికి ఎదురుగా జంతుబలి ఇచ్చారు. ఈ కార్యక్రమములో కూసుమంచి లో కుల పెద్ద గోపె ముత్తయ్య, నాయక్ గూడెం కుల పెద్ద తిప్పర్తి గురయ్య, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావ్, కూసుమంచి ఎస్సీ కాలనీ పెద్దలు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గోపె విజయ్ పాల్ గోపి రవి గోవింద్ ఎల్లయ్య గోపి ఉపేందర్ కనకం హక్కులయ్య కనకం సీతారాములు కనకం యాకోబు నలగాటి రమేష్. నాయకన్ గూడెం ఎస్సీ కాలనీ పెద్దలు కిన్నెర నాగయ్య గురవయ్య భూమయ్య దోసపాటి వెంకన్న తదితరులు యువత మహిళలు బంధు మిత్రులుఅధిక సంఖ్యలో పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 26,వనపర్తి బ్యూరో :**




వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి విద్యార్థులను శాలువతో సత్కరించి అభినందించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్కాలర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సర బైపీసీ లో బి.మహాలక్ష్మి, ఆలీషా జి, సుస్మిత, భార్గవి, ఎంపీసీ లో కే.నర్మదా, కే.శిరీష, కే. లలిత, ప్రథమ సంవత్సరం బైపీసీలో డి పల్లవి, అఫ్సిన్ , బి అక్షయ లక్ష్మి, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ. బన్నీ రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులను మరియు వీరిని ప్రోత్సహించిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్ , కౌన్సిలర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లికి ప్రయాణం ఇక సులభం

- మంత్రి శ్రీధర్ బాబుదృష్టితో కొనసాగుతున్న రోడ్డు పనులు

**టీ మీడియా, ఏప్రిల్ 26, మంథని:**



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లికి ప్రయాణం ఇక సులభం తరం కానుంది. భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని కిషన్ రావు పల్లె నుండి అటవీ ప్రాంతం నుంచి భూపాలపల్లికి మట్టి రోడ్డు పూర్తి అయ్యింది. దీంతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా ప్రయాణికులకు, రైతులకు ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. రాష్ట్ర ఐటీ, అసెంబ్లీ వ్యవహారాలు, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టితో దశబ్దాల రోడ్డు పనులు ప్రారంభం కావడంతో మంథని, ముత్తారం, మల్హార్ మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణం నుంచి భూపాలపల్లి దాదాపు 60 కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రయాణం ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు మంథని, ఖమ్మంపల్లి మీదుగా తాడిచర్ల, పెద్దతుండ్ల, కిషన్ రావుపల్లె మీదుగా అటవీ ప్రాంతం నుండి నేరుగా భూపాలపల్లికి తక్కువ సమయంలో చేరుకోవచ్చు. దీంతో దాదాపు ప్రయాణికులకు 20 కిలోమీటర్ల మేర ప్రయాణం భారం తగ్గనుంది. కిషన్ రావు పల్లి నుంచి అటవీ శాఖ అనుమతులు తీసుకువచ్చి, రోడ్డు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు రెండు జిల్లాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కన్నకూతురిపై తండ్రి అత్యాచారం

- బిడ్డకు జన్మనిచ్చిన మైనర్

**టీ మీడియా, ఏప్రిల్ 26 , కాంగ్రా :**
కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రి, కన్న కూతురిపై కన్నేశాడు. సభ్య సమాజం తలదించుకునేలా ఆ మైనర్?పై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక గర్భం కూడా దాల్చింది. ఇటీవల శిశువుకు జన్మనిచ్చింది. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఆ బాలిక తండ్రి అరెస్ట్ చేశారు. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, కాంగ్రా జిల్లాలోని పాలంపుర్ సబ్? డివిజన్ భవార్నా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఏప్రిల్ 23న ఆరోగ్య సమస్యలతో బాధితురాలు సివిల్ ఆసుపత్రికి వెళ్లింది. వైద్యులు పరీక్షలు చేయగా ఆమె గర్భవతిగా ఉన్న విషయం వెల్లడైంది. అనంతరం బాలిక ఒక శిశువుకు జన్మనిచ్చింది. ఘటన తీవ్రతను గుర్తించిన వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి బాధితురాలి వాంగ్మూలం తీసుకున్నారు. తనపై లైంగిక దాడి చేసిన వ్యక్తి తన తండ్రేనని బాలిక వెల్లడించింది. ఈ వాంగ్మూలం ఆధారంగా పోలీసులు వెంటనే నిందితుడిని అరెస్టు చేశారు.

**పోక్సో చట్టం కింద కేసు నమోదు**

నిందితుడిపై పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పాలంపూర్ డీఎస్?పీ సునీల్ రాణా అతడిని కోర్టులో హాజరుపరచగా, ఏప్రిల్ 29 వరకు పోలీస్ రిమాండ్ విధించినట్లు



తెలిపారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

**కూతురిపై అత్యాచారానికి పాల్పడిన తండ్రికి 178 ఏళ్ల జైలుశిక్ష**

గతేడాది నవంబర్‌లో కేరళలోని మంజేరి పట్టణ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సొంత కూతురిపై మూడుసార్లు అత్యాచారానికి పాల్పడిన తండ్రికి ఏకంగా 178 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. బాధిత బాలికకు ఎనిమిదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆ 43 ఏళ్ల తండ్రి కామాంధుడిలా ప్రవర్తించాడు. 2022 జూన్‌లో ఇంట్లో నిద్రిస్తున్న కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అలా 2023 జనవరి వరకు ఆ బాలికపై మూడుసార్లు అత్యాచారం చేశారు. చివరకు బాధిత బాలిక ధైర్యం చేసింది. తనపై తండ్రి మూడుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడన్న విషయాన్ని తల్లికి చెప్పింది. ఇది విని ఆగ్రహంతో రగిలిపోయిన బాలిక తల్లి, తన భర్తను నిలదీసింది. అనంతరం బాలిక తండ్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పుడు కూడా విషయం బయటకు రాలేదు. కొన్ని రోజుల తర్వాత స్కూల్?లో మంచి, చెడు స్పర్శల గురించి ఓ టీచర్ పాఠాన్ని చెబుతుండగా బాధిత బాలిక నిజాన్ని చెప్పేసింది. తన తండ్రి వల్ల ఎదుర్కొన్న నరకయాతనను టీచర్‌కు బాలిక పూసగుచ్చినట్లుగా వివరించింది. ఆ విషయాలను విని షాక్‌కు గురైన టీచర్, వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తల్లి సమక్షంలోనే బాధిత బాలిక వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డ్ చేశారు. ఈ కేసుపై కేరళలోని మంజేరి పట్టణ పోక్సో కోర్టులో విచారణ జరిగింది.

కన్న కూతురితో అత్యంత క్రూరంగా ప్రవర్తించిన తండ్రికి శిక్షలో ఎలాంటి తగ్గింపునూ ఇచ్చేది లేదని కోర్టు వ్యాఖ్యానించింది. పోక్సో చట్టంలోని పలు సెక్షన్ల కింద బాలిక తండ్రిపై నమోదు చేసిన అత్యాచారం, అతిక్రమణ, బెదిరింపు అభియోగాలు నిరూపితం అయ్యాయి. దీంతో ఒక్కో సెక్షన్‌కు 40ఏళ్లు చొప్పున అతడికి 120 ఏళ్ల జైలుశిక్షను విధించారు. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద మరో 58 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఇవన్నీ కలుపుకుంటే మొత్తం 178 ఏళ్ల కఠిన కారాగార శిక్ష అయింది. అయితే అప్పటికే ఆ నిందితుడు మరో అత్యాచారం కేసులో బాలిక తండ్రి జైలులో ఉన్నాడు.

# దొంగతనం చేసి దొరికిపోతాననే, ఆత్మహత్య డ్రామా

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:**
పోలీసులు వేధిస్తున్నారంటూ మానవ హక్కుల కమిషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ కేసులో ట్విస్ట్. దొంగతనం చేసి దొరికిపోతాననే, ఆత్మహత్య డ్రామా ఆడినట్లు పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే... శ్రీవాణి, చంద్రకాంత్ అనే ఇద్దరు దంపతులు కవాడిగూడలో నివాసముంటున్నారు. గత ఐదేళ్ళుగా సత్య మాల్ సమీపంలోని నెక్లెస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే అరోరా అనే మహిళ ఇంట్లో సదరు మహిళ పని చేస్తుంది. శ్రీవాణి ఇళ్లల్లో పని చేస్తుండగా, భర్త చంద్రకాంత్ ఓ కంపెనీలో టెక్నీషియన్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల మహిళ ఇంట్లో ఏడు తులాల బంగారం పోయిందని, పని మనిషి శ్రీవాణిపై అనుమానం ఉందని గాంధీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు శ్రీవాణి, ఆమె భర్తను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి,



విచక్షణారహితంగా కొట్టారని, దొంగతనం చేసిందని అపార్ట్మెంట్ అంతా తన ఫోటోలను పోస్టర్లుగా అంటించారని, మనస్థాపంతో ఈనెల 8వ తేదీన నాంపల్లి వద్ద ఉన్న మానవ హక్కుల కమిషన్ ఎదుట ఆమె, భర్త, పిల్లలతో కలిసి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలని మానవ హక్కుల కమిషన్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో ఇద్దరిపై నిఘా పెట్టారు. దొంగిలించిన బంగారాన్ని భార్యాభర్తలు దశల వారీగా దోమలగూడలోని ఓ బంగారు దుకాణంలో విక్రయిస్తున్నట్లు పోలీసుల నిర్ధారించారు. దంపతులిద్దరిని అదుపులోకి తీసుకుని, ఏడు తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీంతో శ్రీవాణి, ఆమె భర్తను విచారించడంతో, దొంగతనం బయటపడుతుందని ఆత్మహత్యాయత్నం డ్రామా ఆడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# బీసీ మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**టీ మీడియా, ఏప్రిల్ 26, హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల పక్షాన నైపుణ్యం కలిగిన బీసీ మహిళలకు టైలరింగ్ ఆధారిత స్వయం ఉపాధి కల్పించి, వారి ఉత్పాదకతను పెంచి, టైలరింగ్ వ్యాపార అవకాశాలను విస్తరించుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. స్వయం సమృద్ధిగల పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆటోమేటిక్ కుట్టు యంత్రాలను సరఫరా చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గానికి వెయ్యి మంది మహిళలకు వంద శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు మంజూరు చేస్తే స్వయం ఉపాధి పెంచుకొని ఆర్థికంగా ఆసరాగా ఎదగడానికి ఉపయోగపడుతుందని, మంత్రి తెలిపారు. పథకం అమలుపై బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు,




ఇతర అధికారులతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ... మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి ప్రతి నియోజకవర్గానికి 1000 మంది మహిళలకు కుట్టు మిషన్లు 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే వాటికి అప్లికేషన్ తీసుకొని జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు బలహీన వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, బలహీన వర్గాల శాఖ పక్షాన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు, స్కిల్ డెవలప్మెంట్ లాంటి కార్యక్రమాలు చేయడానికి శాఖ ప్రణాళికలు చేస్తుంది.

## వివరాలు చెబితే పథకాలు రావనే అపోహ వద్దు

(మొదటిపేజీ తరువాయి...)

జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక, ఐ అండ్ పీఆర్? కమిషనర్ సీహెచ్? ప్రియాంక, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జనగణన ప్రజల లెక్కలే కాదు, దేశానికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికల కోసం దోహదం చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2027లో జనగణనలో మొదటిసారి కులగణన జరుగుతుందన్న ఆయన, అందరూ పాల్గొనాలని సూచించారు. వివరాలు చెబితే సంక్షేమ పథకాలు తొలగిస్తారనే భయం వద్దని సూచించారు.

**ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలి**

స్వీయ ధ్రువీకరణలో ప్రజలందరూ పాల్గొనాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అధికారుల సమక్షంలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్న ఛైర్మన్, వారి కుటుంబ వివరాలు అందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. జనగణనలో భాగంగా హైదరాబాద్ రామ్‌నగర్‌లోని ఆయన నివాసానికి వచ్చిన జనగణన సిబ్బందికి తమ పూర్తి వివరాలను అందించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రజలందరూ పాల్గొనాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జీహెచ్?ఎంసీ అధికారుల సమక్షంలో స్వీయ ధ్రువీకరణ చేసుకున్న మంత్రి, అపోహలకు పోకుండా జనగణనలో అందరూ పాల్గొనాలని కోరారు.

**స్వీయ గణన నమోదుపై అవగాహన**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణన-2027లో కులగణన చేపడుతున్నా, అందులో బీసీల సంఖ్యను గుర్తించే అవకాశం లేదని, అందుకు మరో కాలమ్‌ను చేర్చాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కాలమ్ తర్వాత బీసీల కోసం 34వ కాలమ్ చేర్చాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్‌నగర్‌లో "హ్యాపీ సండే" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. జనాభా గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాప్ ద్వారా గణన వివరాలను నమోదు చేశారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించడం ద్వారా పారదర్శకత ఉంటుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి తెలిపారు. తాను కూడా జనగణన పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. స్వీయ గణనలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా అవగాహన కల్పించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి యువతకు పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి స్వీయ గణన నమోదుపై అవగాహన వీడియోను కలెక్టర్ ప్రదర్శించారు.